నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
6 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# "రెండే" కదా అని నిర్లక్ష్యం వద్దు..!!

కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ స్థానంపై కూటమి అభ్యర్థి గురిపెట్టాడు. ఈ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు తెదేపా వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో తెదేపా, జనసేన, బిజెపి నేతల మధ్య అంతర్గత విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకే కదా ఎన్నికలు జరుగుతోంది.. అనే ధీమా, అతివిశ్వాసం, ఏమాత్రం వద్దని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే రెండు ఉమ్మడి జిల్లాలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము పోటీ చేయటం లేదని వైకాపా అధిష్టాన వర్గం ఇప్పటికే ప్రకటించింది. అయితే పోటీలో ఉన్న బలమైన ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి మెజార్టీ బాగా తగ్గించి కూటమికి ప్రజల్లో వ్యతిరేకత బాగా ఉందని ప్రచారం చేసేలా వైకాపా నేతలు వ్యూహం రూపొందించుకుంటున్నట్లు తెలిసింది. కూటమి నేతల మధ్య కొన్ని నియోజకవర్గాల్లో అక్కడక్కడ స్వల్పంగా ఉన్న విభేదాలు పరిష్కరించేందుకు కూటమి నేతల సమన్వయకర్తలు రంగంలోకి దిగినట్లు తెలిసింది...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ హామీలు అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేసింది. అయితే కూటమి అధికారులకు వచ్చి 8 నెలలు కావస్తున్నా హామీల్లో కొన్ని కీలకమైన హామీలు ఇంకా అమలు కాలేదు. ప్రతి హామీని ఓటర్లు, ఉద్యోగ, నిరుద్యోగ, రైతులు అందరూ నిశితంగా గమనిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. సూపర్ సిక్స్‌లోని రెండు కీలక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. సూపర్ సిక్స్‌లోని రెండు కీలక పథకాలను కూడా అమలు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై భరోసా ఏర్పడింది. ప్రధానంగా అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ సాగుతోంది.

### కూటమికి ఆక్సిజన్!

- అతి విశ్వాసం పనికిరాదు
- మనం బరిలో లేకపోయినా బలమైన అభ్యర్థికి మద్దతిద్దామంటున్న వైకాపా
- కొన్నిచోట్ల ఎన్నికను తేలిగ్గా తీసుకుంటున్న తెదేపా నేతలు
- అక్కడక్కడా కలిసి కలిసి రాని తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు

మరోవైపు..ఇదేం లేదు.. చంద్రబాబు సంక్షేమానికి వ్యతిరేకం అంటూ విపక్షం వైసీపీ నేతలు తెరచాటు ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్న సూపర్ సిక్స్ హామీలు చాలా వాటిని ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని వైకాపా నేతలు విమర్శలు సూపర్ సిక్స్ లోని ఏ హామీని ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చ లేదో గుర్తించి వాటిపై పోరుబాట సాగించి ప్రజల్లోకి వెళ్లాలని వైకాపా నేతలు ప్రయత్నాలు అయితే వైకాపా నేతల వ్యతిరేక ప్రచారాన్ని ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కూటమి నేతలు పూర్తి విశ్వాసంలో ఉన్నారు.ఖచ్చితంగా ఇలాంటి సమయంలో అంటే.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 మాసాల్లోనే ప్రజలతో మిగతా 3వ పేజీలో

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి
- కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో 3,46,529 మంది ఓటర్లు
- అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియామకం
- 416 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు వినియోగం
- ఫిబ్రవరి 27 న పోలింగ్, మార్చి 3న. ఓట్ల లెక్కింపు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్ట ప్రణాళిక ప్రకారం చేపడుతున్నామని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని డీఆర్సి సమావేశ మందిరంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్ల పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3వ తేదిన జారీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించటం జరిగిందన్నారు. నామినేషన్లు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు స్వీకరిస్తారని, నామినేషన్లు ఫిబ్రవరి 10వ తేదీ మిగతా 3వ పేజీలో

# కాలువ గట్లపై చెట్ల దొంగలు

## అనుమతి లేకుండా చెట్ల నరికివేత - స్పందించని ఎన్ఎస్‌పి అధికారులు



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** ఇసుక మాఫియా, రేషన్ మాఫియా.. లని చూసిఉంటాం.ఇప్పుడు చెట్ల మాఫియా తయారయింది. ఒంటరిగా ఉన్న మహిళ మెడలో గొలుసులు లాక్కెళ్లినట్లు.. ఏకాంత ప్రాంతంలో ఉన్న, ఎవరూ పట్టించుకోని ప్రదేశంలోని, ప్రభుత్వ స్థలాల్లోని భారీ వృక్షాలను కొందరు దుండగులు నరికి అక్రమంగా కలప తరలిస్తున్నారు. దుంగలను నచ్చిన ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. మండల





పరిధిలోని పెదనందిపాడు బ్రాంచ్ కాలువపై లంకెలకూరపాడు వెళ్లే మార్గంలో ఎస్సీ కాలనీ వైపు ఉన్న కరకట్టపై భారీ సీమతుమ్మ వృక్షాలను మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా నరికి వేశారు. సుమారు రెండు ట్రాక్టర్ల కలప తరలించేందుకు సిద్ధం చేశారు. ఇది గమనించిన కొందరు స్థానికులు ఎన్ ఎస్ పి,రెవెన్యూ, పోలీస్ శాఖలకు సమాచారం అందించారు. ఎస్ఐ యు. సోమేశ్వరరావు చెట్లు నరికిన ప్రాంతానికి మిగతా 3వ పేజీలో

## ఈపూరులో గౌడ వర్గీయుల మద్యం దుకాణానికి నోటిఫికేషన్ జారీ



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మద్యం విధానంలో భాగంగా పల్నాడు జిల్లా ఈపూరు ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఈపూరు మండలానికి "గౌడ" క్రింద ఒక మద్యం దుకాణం కేటాయించారు. ఈ దుకాణానికి ఔత్సాహికులిన. గౌడ సామాజిక వర్గీయులు అప్లికేషన్ లను ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు.. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవొచ్చు. ఇందు కోసం బుధవారం నోటిఫికేషన్. విడుదల చేశారు నెట్ సెంటర్లలో, ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని అధికారులు చెప్పారు.. ఈ విధానంలో మద్యం దుకాణంకి ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషను అయినా దాఖలు చేసుకోవచ్చు. కావున ఆసక్తి వున్నవారు ప్రతి అప్లికేషన్ కు రెండు లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవొచ్చు. దరఖాస్తు లను ఈ నెల 8వ తేదీ వరకు. పొడిగించారు. అనంతరం ఈనెల 10వ తేదీన మద్యం దుకాణాల కేటాయింపు జరుగుతుంది. ఈ విషయాన్ని ఈపూరు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు.

## అమరావతి, క్రోసూరు మండలాల్లో తనిఖీ చేసిన పల్నాడు జిల్లా జెసి



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** అమరావతి మండలంలో లింగాపురం గ్రామంలో, కోసూరు మండలం నిర్మా ణంలో ఉన్న పంపు హౌస్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆకస్మిక తనిఖీ చేశారు. పల్నాడు జిల్లాలో ఈ రెండు మండలాల గుండా వెళ్లే గోదావరి నీళ్లు పెన్నా నదికి మధ్యలో ఉన్నా అమరావతి, క్రోసూరు మండలాల మధ్య నీరు వెళ్ళనున్న దృష్ట్యా, ఆ పనిని మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఇంజనీర్లతో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి, అమరావతి తహశీల్దార్, క్రోసూరు తహశీల్దార్, జల వనరుల శాఖ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోలు సేకరించాల్సిన భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఇరిగేషన్, మెగా ఇంజనీరింగ్ శాఖ ఇంజనీర్లు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించడంతో పాటు వాహనానికి ఉండవలసిన అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. అమృత రాణి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీ శక్తి వనమాలి ఫౌండేషన్, న్యూ ఆంధ్ర మోటర్ ట్రక్కర్స్అసోసియేషన్, ఆర్టీవో విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అమృతరాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా రద్దీగా ఉండే రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వాహనం నడిపే వారితో పాటుగా ద్విచక్ర వాహనం వెనుక వైపు ఉన్న వారు కూడా విధిగా హెల్మెట్ ధరించాల్సిన విధంగా చట్టాలలో మార్పులు జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ ఆంధ్ర మోటర్ ట్రాకర్స్ అసోసియేషన్ నాయకులు టివి చలపతిరావు, స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సిహెచ్ సుందరరావు, స్కూలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి బాలిక మృతి

### వైద్యురాలు నిర్లక్ష్యమే కారణమంటున్న బంధువులు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ఇమామ్ పంజా నగర్ చెందిన ఆఫీసా అంజుమ్ (4) అనే బాలిక జలుబు లక్షణాలతో దగ్గర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తల్లిదండ్రులు వైద్యం చేయించగా వైద్యం వికరించి బాలిక మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత గుంటూరులోని చిన్నారి మంగళవారం ఒకసారి, బుధవారం ఉదయం మరోసారి వైద్యం నిమిత్తం డాక్టర్ కి చూపించడానికి హాస్పిటల్ కి తీసుకెళ్లారు. వైద్యురాలు బాలికను పరిశీలించి మెడిసిన్ ఇచ్చారు. అనంతపురం బాలికను తీసుకుని వారి తల్లిదండ్రులు ఇంటికి వెళ్తుండగా మార్గం మధ్యలోనే బాలిక ముక్కు నుండి రక్తం కారుతూ ఉండటం గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన అదే ఆస్పత్రికి మళ్ళీ తీసుకెళ్లారు. చిన్నారిని పరీక్షించిన వైద్యురాలు అప్పటికే బాలిక చనిపోయినట్లు ధ్రువీకరించారు. దీంతో వైద్యులు నిర్లక్ష్యంగ ఇచ్చిన మెడిసిన్ కారణంగానే తమ బిడ్డ చనిపోయిందంటూ బంధువులతో కలిసి బాలిక తల్లిదండ్రులు హాస్పటల్ వద్ద ఆందోళన చేశారు. వైద్యుడు ఇచ్చిన మందులు వికటించి మా పాప చనిపోయిందని బంధువులు ఆరోపించారు. ఈ ఘటన వివరాల్ను తెలుసుకున్న లాలాపేట పోలీసులు బాధేసింది స్వీకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారిస్తున్నట్లుగా విలేకరులతో పోలీసులు తెలిపారు.

# మండలిలో గళాన్ని బలంగా వినిపించే సత్తా ఆలపాటికే ఉంది

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో పట్టభద్రుల గళాన్ని బలంగా వినిపించే సత్తా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ.ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి ఇస్తామని, 30వేలకు పైగా ఓట్లు మన నియోజకవర్గంలో నమోదు అయ్యారని,మెజారిటీ కూడా అదే స్థాయిలో ఉండబోతున్నదని దీని కోసం నియోజకవర్గంలో ఉన్న ఎన్డీయే కూటమి నేతలు సిద్ధం అవ్వాలని గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సి ఎన్నికలను మనం ప్రతిష్టాత్మకంగా తీస్కోని ఒక ప్రణాళికతో ముందుకు వెళ్దామని, ప్రతి ఓటర్ ను వ్యక్తిగతంగా కలిసి,ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని, ఆయనను అద్భుత మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరు పనిచేసి పశ్చిమ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ని అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్సి ఎన్నికల పరిశీలకులు పొడపాటి తేజస్వి మాట్లాడారు. ఎమ్మెల్సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజ కవర్గంలో అత్యధిక పట్టభద్రులు ఓటర్లుగా చేరారు. దాదాపు 40 శాతం మహిళా ఓటర్లుగా ఉన్నారు. వీరందరూ ఖచితంగా మనకే మద్దతు ఇస్తారు. మీరు సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు, ఎమ్మెల్సి ఎన్నికల్లో కూడా ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రము సర్వతో ముఖాభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు రక్షణ ఇచ్చే ఎన్డీయే కూటమికి అండగా నిలవాలని, ఈ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. ఇది పార్టీ ప్రతిష్టతకు సంబందించిన విషయం కనుక ఎన్డీయే కూటమి నేతలు ఈ 22 రోజులలో ప్రతి ఒక్క ఓటర్ ను వ్యక్తి గతంగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రమే వేయించాలని కోరారు. ఈ సమావేశంలో మన్నవ మోహన కృష్ణ,కోవెలమూడి రవీంద్ర, కనకాచారి, కనపర్తి శ్రీనివాస్, మానుకోండ శివ ప్రసాద్ లు ప్రసంగిస్తూ... ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను ఇకమత్యంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వ రావు, బోనబోయిన శ్రీనివాసరావు, ఆళ్ళ హరి, అంబేద్కర్లు మాట్లాడుతూ... జనసేన, బిజెపి తరపున అలపాటికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి జనసేన, బిజెపి నాయకుడు, కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా పనిచేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్,కసుకుర్తి హనుమంతరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వర ప్రసాద్, అడకా పద్మావతి, తేలుకుట్ల హనుమాయమ్మ, మానం పద్మ శ్రీ, శ్రీవల్లి, అందుగుల సంతోష్, నిమ్మల రమణసాదు రాజేష్,రావిపాటి సాయికృష్ణ,తిలక్ బాబు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పెదఎత్తున పాల్గొన్నారు.

# మేయర్.. బహిరంగ చర్చకు సిద్ధమా ?



- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సవాల్
- గుంటూరు, అమరావతి అభివృద్ధిపై చర్చిద్దామా ?
- స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై అంబటి వ్యాఖ్యలు అనుచితం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో అభివృద్ధి పనులపై అంబటి రాంబాబు, మేయర్ కావటి మనోహర్ నాయుడు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ సవాల్ విసిరారు. గురువారం గుంటూరు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో 12 మంది పోటీ చేస్తే ఆరుగురు కూటమి నేతలు ఎన్ని కావడంపై ఆయన మాట్లాడారు. గుంటూరు నవరాభివృద్ధికి మద్దతు తెలిపేందుకు వారు ఎన్నికయ్యారనిచ ఇది ప్రజాస్వామిక ఎన్నికని ఆయన పేర్కొన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో వైఎస్ఆర్ సీపీ పాలనలో కేవలం ఒక తెల్ల కాగితంపై పేర్లు రాసి స్టాండింగ్ కమిటీ అభ్యర్థులను ఎన్నుకునేవారని, దీనికి విరుద్ధంగా పారదర్శకంగా కూటమి ప్రభుత్వంలో ఎన్నికలు నిర్వహించామని ఆయన తెలిపారు. దీనిపై కూడా అంబటి రాంబాబు, మేయర్ మనోహర్ నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. వైసీపీ నేతలు క్యాంపులు పెట్టి దాచి పెట్టిన అభ్యర్థులే కూటమికి మద్దతు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇది వైసీపీ నమ్మకం లేకనే ఇలా చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కావటి మేయర్ పదవికి రాజీనామా చేసి ప్రజాభిప్రాయం కోరాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే ఉందని, గాంధీ పార్కులో అక్రమాలను వెలికితీస్తామని చెప్పారు. వైసీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టామని, ఇది ప్రజల అభిప్రాయమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమనే విషయాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. గుంటూరుతోపాటు అమరావతి రాజధాని అభివృద్ధిపై దమ్ముంటే అంబటి, మనోహర్ నాయుడు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# 750 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

### ఎస్సై సమందర్ వలి

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల పరిధిలోని గుండ్లపాడు గ్రామం నందు రాబడిన సమాచారం మేరకు వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి నేతృత్వంలో పోలీసు బృందం బుధవారం గుండ్లపాడు గ్రామశివారులో తనిఖీలు జరపగా 750 లీటర్ల బెల్లం ఊటను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నాటు సారాని తయారు చేస్తున్న నిందితుల కోసం గాలింపులు చేపట్టగా ఎటువంటి ఆచూకీ లభించలేదని, అనంతరం ఘటనా స్థలంలోని 750 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లుగా మీడియాకు తెలియజేశారు. అదేవిధంగా అక్రమంగా నాటు సారా తయారు చేసే వారి ఆచూకీ తెలిసినవారు తమకు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమ నాటు సారా తయారీ అరికట్టేందుకు పోలీసు వారికి సహకరించాలని, నాటు సారా రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని అన్నారు.





## మినప పంటలకు సంబంధించిన మందులను పిచికారి చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** బూడిద తెగుళ్లు గుర్తించి, తెగుళ్ళ లక్షణాలైనా ముదురు ఆకులపై బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా కనబడి అవి క్రమంగా పెద్దవై ఆకులపైన క్రింది భాగంలో కొమ్మలు, కాయలకు వ్యాప్తి చెందుతుందని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పెసర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిద తెగుళ్లు నివారణకు ఎకరాకి లీ. నీటిని 1.గ్రా. కార్బన్ జింకు లేదా 1 గ్రా. దయోపానెట్ మిథైల్ లేదా మైకోబ్లూటానిల్ 0.5 గ్రా.చొ. 200 లీ. మందు నీటిని కలిపి పై మందులలో ఏదైనా ఒక దానిని 10-15 రోజుల వ్యవధిలో పిసికారి చేసుకొని నివారించుకోవాలని తెలిపారు. మినుము, పెసర పంటల్లో పల్లాకు తెగుళ్లను గుర్తించి అవి వ్యాప్తి చేసే దోమల నివారణకు ఎకరాకు 20 పసుపు రంగు జిగురు అట్టలను ఉంచితే తెల్ల దోమ ఉనికి ఉధృతిని అంచనా వేసుకుని ఆర్థిక నష్ట పరిమితి స్థాయిని బట్టి ఎకరాకి 200 గ్రా. ఎసినేట్ లేదా ప్రొఫెనోపాస్ 300 మి.లీ. ఎకరాకు లేదా దయోవిక్సామ్ 40 గ్రా. ఎకరాకు లేదా డైమీడోయేడ్ 400 మి. లీ ఎకరాకు చొ. పై మందులను ఏదో ఒక దానిని 10-15 రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి, విస్తరణాధికారులు ఆర్ వి. శివాజీ, ఎస్ వి. శివరావులు, వివిఏలు హేమంత్, త్రివేణి, అఖిల, రైతులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు కోసం కృషి చేద్దాం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చుండూరు, అమర్తలూరు మండలాల్లో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ముఖ్యనాయకులు సమావేశం బుధవారం నిర్వహించారు. చుండూరు గ్రామం లోని బాబు కల్యాణ మండపం, అమర్తలూరు మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల, కూటమి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల లో జరగనున్న కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ ల అభ్యర్థి గా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అభ్యర్థి గా ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. ఈ నెల 7వ తేదీన గుంటూరులో రాజా ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరు అవ్వాలని కోరారు. ఆలపాటి రాజా గెలుపు కోసం డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు ని కలసి ప్రభుత్వ విజయాలను తెలియచేయా లన్నారు. ఎలక్షన్ కోడ్ తరువాత డీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకొని వచ్చిన కంపెనీ లను, పథకాలు ను గురించి చైతన్య పరచాలని సూచించారు. ప్రతి రోజు ఓటర్లు ను కలసి ఆలపాటి రాజాకి 1వ నెంబర్ ప్రాధాన్యత ఓటు గురించి వివరించి అవగాహన కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల వేమూరు నియోజకవర్గం ఆబ్జెర్వర్ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తక్ అహ్మద్, చుండూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 48 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు : పల్నాడు కలెక్టర్ అరుణ్ బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

మార్చి 01 నుంచి 20వ తేదీ వరకూ పల్నాడు జిల్లాలో 48 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ రాత పరీక్షలు నిర్వహించ నున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు బుధవారం వెల్లడించారు.స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 17,905 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, 14,529 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు కలిపి మొత్తం 32,434 మంది విద్యార్థులు ఇంటర్మీడి యట్ పరీక్షలు రాయనున్నారన్నారు. వీరితో పాటూ మరో 2117 మంది విద్యార్థులు మార్చి 03 నుంచి 15 వరకూ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నా రన్నారు. 9 కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక హెల్త్ అసిస్టెంట్ ను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఏ పరీక్షా కేంద్రానికి అయినా చేరుకునే విధంగా కీలక ప్రాంతాల్లో మెడికల్ వ్యాన్లను సిద్ధంగా ఉంచాలని డీఎంహెచ్వోను ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ ప్రతినిథులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నీలావతి దేవి, డీఈవో చంద్రకళ, డీఎంహెచ్ఓ రవి, నరసరావు పేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

వరకు స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ శెలవు దినాల్లో రెండవ శని, ఆదివారాలలో నామినేషన్లు స్వీకరించరని, సోమవారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు అన్నారు. మంగళవారం నాటికి ఒక్క అభ్యర్థి నామినేషన్ వేశారన్నారు. ఫిబ్రవరి 11వ తేది అభ్యర్థులు అందించిన నామినేషన్ల స్క్రూటీని జరగుతుందని, నామినేషన్ల ఉప సంహరణకు ఫిబ్రవరి 13వ తేది సాయంత్రం 3.00 గంటల వరకు సమయం ఉంటుందన్నారు. ఉప సంహరణ సమయం ముగిసిన రోజే పోటీలో ఉన్న అభ్యర్ధుల తుది జాబితా ప్రకటించటం జరుగుతుందన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27వ తేది ఉదయం 08.00 గంటల నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు మార్చి 3 వ తేది జరుగుతుందన్నారు. శాసనమండలి ఎన్నికలు బ్యాలెట్ పేపరు, ప్రాధాన్యత ఓటు విధానం లో జరుగుతున్నందున ఓట్ల లెక్కింపు రెండు నుంచి మూడు రోజులు జరిగే అవకాశం ఉందని, మార్చి 8 వ తేది నాటికి ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పరిధి గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు పూర్తిగా ఏలూరు, బాపట్ల జిల్లాలలో కొంత భాగం ఉందన్నారు. ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా గుంటూరు జిల్లా కలెక్టర్ ఉంటారని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల జిల్లా రెవెన్యూ అధికారులు, ఏలూరు జిల్లా పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించటం జరిగిందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు జనవరి 30వ తేది నాటికి ఓటర్లు పురుషులు 2,06,176 , మహిళలు 1,40,307 , ట్రాన్స్ జెండర్స్ 46 మంది మొత్తం 3,46,529 మంది ఉన్నారన్నారు. జనవరి 31వ తేది వరకు ఓటరు నమోదుకు ధరఖాస్తులు స్వీకరించటం జరిగిందని, ధరఖాస్తులను ఫిబ్రవరి 10వ తేది నాటికి పరిష్కరించి తుది ఓటరు జాబితాను ప్రకటించటం జరుగుతుందన్నారు. ఓటరు నమోదుకు ధరఖాస్తు చేసుకోవటానికి సమయం ముగిసినందుకు నూతన ఓటు నమోదుకు, సవరణలకు, తొలగించటానికి ధరఖాస్తులు స్వీకరించటం కుదరదన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు 416 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఓటర్లు ఎక్కువుగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు 67 యాగ్జిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందించటం జరిగిందని, అనుమతులు మంజూరు చేస్తే 483 పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. సాధారణ ఎన్నికల తరహాలోనే శాసనమండలి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు. పట్టభద్రులను ప్రభావితం చేసే ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పర్యవేక్షణకు మండలానికి ఒకటి, నగరాల్లో జనాభాకు అనుగుణంగా మూడు నుంచి నాలుగు ప్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గుంటూరు జిల్లాలో 23 ప్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఓటర్లకు నగదు పంపిణీ చేయటం, ప్రలోభాలకు గురిచేయటం, బెదరించటం వంటి కార్యక్రమాలను చేస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్ధులకు వ్యయ పరిమితిపై నిబంధనలు లేవని అందువలన ప్రత్యేకంగా ఖర్చుల పర్యవేక్షణకు బృందాలు ఉండరన్నారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ప్రచారానికి సంబంధించి సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. సంబంధిత జిల్లాలలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులే అనుమతులు మంజూరు చేస్తారన్నారు. సింగిల్ విండో ద్వారా ధరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తారన్నారు. టీవీ, రేడియో, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచార కంటెంట్ కు సంబంధించి ఎంసీఎంసీ కమిటీ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ముగ్గురు పోలింగ్ అధికారులతో పాటు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. దీనికి సంబంధించి అవసరమైన ఉద్యోగులు, సిబ్బంది వివరాలను సిద్ధం చేయటం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియో గ్రాఫర్, వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియమించటం జరిగిందన్నారు. పోలింగ్ కు అవసరమైన మెటీరియల్ సిద్ధం చేయటానికి ఇప్పటికే నోడల్ అధికారులను నియమించటం జరిగిందన్నారు. శాసనమండలి ఎన్నికలు బ్యాలెట్ పేపరుతో మొదటి ప్రాధాన్యత ఓటు విధానంలో జరుగుతున్నందున చెల్లుబాటు అయ్యే విధంగా ఓటు వేసేలా ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కోసం స్వీప్ కార్యక్రమాలను పట్టణాల్లో, గ్రామాల్లో నిర్వహించటం జరుగుతుందన్నారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లకు పూర్తి స్థాయిలో అన్ని భద్రత చర్యలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

## నేడు లక్ష్మీనరసింహస్వామి పౌజు సేవా కార్యక్రమం

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారిని పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం ప్రత్యేక పూలతో బంగారు ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులు దర్శనార్థం ఉంచారు అలాగే గురువారం పౌజు సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి రామా నాయక్ తెలిపారు ఉదయం 10 గంటలకు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి గరుడ వాహనంపై స్వామి వారు ఊరేగుతూ గ్రామంలో ఉన్న దుష్టశక్తులను కారద్రోలి ప్రత్యేక భజన బృందంతో కోలాట ప్రదర్శనతో గ్రామంలో మహిళలు కలిసి బిందెలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## 'రెండే' కదా అని నిర్లక్ష్యం వద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

నేరుగా సంబంధాలు ఉన్న ఎన్నికలు. శాసన మండలిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల స్థానాలకు ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే షెడ్యూల్ కూడా ప్రకటిం చారు. అయితే వైకాపా కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదని ఇప్పటికే దీనిని బట్టి పరిశీలిస్తే వైసీపీ ఈ ఎన్నికల్లో నేరుగా పాలు పంచుకోవడం లేదు. దీంతో కూటమి పార్టీల తరపున ఉమ్మడి కృష్నా-గుంటూరు గ్రాడ్యుయే ట్ స్థానానికి, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ స్తానానికి జరుగుతున్న ఎన్నికలను కూటమి పార్టీలు లైట్ గా తీసుకున్నట్లు కూటమి నేతల పోకడలను బట్టి తెలుస్తోంది. ఎలాంటి పరిస్థితుల్లో గెలుపు మనదే అనే ధీమా తెదేపా నేతల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికల రణరంగంలో వైసీపీ లేదు కాబట్టి.. మాదే గెలుపు! అని తెదేపా, జనసేన, బిజెపి కూటమి నేతలు ధీమాతో పక్కాగా లెక్కలు వేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా వైకాపా నేతల ఆలోచన సరళి మరోలా ఉన్నట్లు తెలుస్తోంది. వైకాపా నేతల తీరును గమనిస్తే తాను ఓడినా ఫర్వాలేదు.. కూటమి అభ్యర్థులు గెలవకూడదన్న సూత్రాన్ని వైసీపీ నేతలు అనుసరించే అవకాశం ఉందన్న కీలక విషయాన్ని కూటమి పార్టీలు గుర్తించలేక పోతున్నాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. రెండు సీట్లే కదా .. అని రెటమతంగా వదిలేస్తే.. అది కూటమికి భారీ ఎదురు దెబ్బ తగిలేలా చేసినా ఆశ్చర్యం లేదని కొంతమంది రాజకీయ నిపుణులు అంటున్నారు. గుంటూరు- కృష్ణా ఉమ్మడి జిల్లాల పరిధిలో వైసీపీనేరుగా పోటీలో లేదు. కానీ, ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. వీరిలో వైసీపీ మద్దతు ఉంటుందన్న వ్యూహంతో ఆ పార్టీకి కొన్నాళ్ల కిందట రాజీనామా చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కూడా ఉన్నారు. ఇదే పరిస్థితి దాదాపు ఉభయ గోదావరి జిల్లాల్లోనూ కనిపిస్తోంది. అంటే.. కూటమిని ఓడించడం ద్వారా.. ప్రజల్లో వ్యతిరేకత ప్రబలంగా ఉందని(గ్రాడ్యుయేట్లు) చెప్పేందుకు వైసీపీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పరిశీలకుల అంచనా ఎలా ఉన్నా.. ప్రస్తుతం కూటమి పార్టీల మధ్య సఖ్యత పై స్థాయిలో బాగానే ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం ఏమాత్రం ఆశించినట్టుగా లేదు. గుంటూరు జిల్లాలో కొంతమంది తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు సక్రమంగా పనిచేయడం లేదనే వార్తలు ఇప్పటికే పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఎక్కడికక్కడ వివాదాలు, విభేదాలతోనే మసులుతున్నారు. అంతేకాదు.. పంపకాల విషయంలో చాలా ప్రాంతాల్లో విమర్శలు చేసుకుంటున్నారు. పదవుల విషయంలోనూ నర్మగర్భ వ్యాఖ్యలు చేసుకుంటూ.. పలుచన అవుతున్నారు. ఖచ్చితంగా ఇలాంటి తరుణం కోసమే వైసీపీ ఎదురు చూసింది. ఇప్పుడు దీనికి ఎన్నికలు కూడా తోడయ్యాయి. సో.. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓడించడమో.. లేక తక్కువ మెజారిటీకి దిగిపోయేలా చేయడమో చేసి.. కూటమిపై ప్రజల్లో అసంతృప్తి ఉందన్న ప్రచారం చేసేందుకు అవకాశం ఉందన్న పరిశీలకుల అంచనా సరైందేనని అంటున్నారు. మరి దీనిని రూపుమాపాలంటే.. రెండే స్థానాలైనప్పటికీ.. కలసి కట్టుగా.. కూటమి నేతలు ముందుకు నడవాల్సి ఉంది. దీంతోపాటు తెదేపా నేతలు కూటమిలో ఉన్న జనసేన, బిజెపి నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల మధ్య విభేదాలు లేకుండా కలుపుకుపోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. చిన్న పాము నైనా పెద్ద కర్రతో కొట్టాలనే చందంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడికక్కడ పకడ్బందీగా వ్యూహం రూపొందించుకోవాల్సిన ఆవశ్యకత కూటమి నేతలపై ఉంది. తెదేపాలో బలమైన నేతగా ఉన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. ఆయన ఈనెల 7వ తేదీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పోల్ మేనేజ్మెంట్ లో మంచి వ్యూహ్. చతురుడిగా ఆలపాటికి పేరు ఉంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేయడం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజార్టీ ఎక్కడెక్కడ, ఏ నియోజకవర్గాల్లో తగ్గింది, ఇందుకు ఎవరు బాధ్యులు అనే విషయాలను ఎన్నికల తరువాత పరిశీలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడ తెదేపా వెనుకడుగు వేయబోదని మంత్రి లోకేష్ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

## కాలువ గట్లపై చెట్ల దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి పరిశీలించి వచ్చారు. ఈ ప్రాంత లస్కర్ భూలక్ష్మి ని ఈ అంశమై వివరణ కోరగా స్థానిక రైతులు ముళ్ళ కంప కొట్టుకుంటామని మాత్రమే అడిగారని తెలిపారు. ఎన్ ఎస్ పి జె ఇ చిన్నారాణి దృష్టికి చెట్ల నరికి వేతన అంశం తీసుకువెళ్లగా పోలీసులు పరిశీలిస్తున్నారని, డిఈ దృష్టిలో ఉందని ఆయన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# పరిశోధనా సంస్థతో వివిఐటి అవగాహన ఒప్పందం



పెదకాకాని,మేజర్ న్యూస్:-

జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ, పరిశోధనా సంస్థతో వివిఐటి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాశాఖ తెలిపారు.జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ, పరిశోధన సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై),వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అధ్యాపకులు, విద్యార్థులలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, సాంకేతిక విద్యా, పరిశోధనా, నైపుణ్యాభివృద్ధిపై దృష్టిసారించేలా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.ఎన్.ఐ.టి.టి.టి.అర్ చెన్నై నందు ఆ సంస్థ డైరెక్టర్ డా.ఉషా నటేషన్,వివిఐటి డైరెక్టర్ డా.రావెల నవీన్ మధ్య ఈ ఒప్పంద మార్పిడి జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉమ్మడి పరిశోధనా ప్రాజెక్టులు, సాంకేతిక విద్యా నాణ్యత పెంపు, ఫ్యాకల్టీ ఎక్సెంజ్ వంటి అంశాలలో సహకారం అందుతుందని వివరించారు. పాఠ్యాంశ అభివృద్ధి, ప్రశ్నపత్రం సెట్టింగ్, నిరంతర మూల్యంకన పద్దతులు, విద్యాఅడిట్, అక్రిడిటేషన్ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెండు సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉన్న సాంకేతిక అధ్యాపకులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపై శిక్షణ, వర్క్షాప్, సెమినార్, సదస్సులునిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయడం, పరిశ్రమల సమస్యలకు సమర్ధవంతమైన పరిష్కారాలను సూచించడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

# నగరపాలక సంస్థకు ఆదాయం పెంచడమే ప్రథమ కర్తవ్యం

- అనధికార వ్యర్థాల సేకరణతో జిఎంసికి నష్టం
- డి అండ్ ఓ లైసెన్సులు జారీ పై ప్రత్యేక దృష్టి
- ప్రతి కమర్షియల్ షాప్ నుండి లైసెన్స్ ఫీజు వసూలు చేయిస్తాం
- అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయి
- నగర కమీషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :

గుంటూరు నగరంలో కమర్షియల్ సంస్థలు, చికెన్ స్టాల్స్ నుండి అనధికార వ్యర్థాల సేకరణ తక్షణం నిలిపివేయాలని, ప్రతి కమర్షియల్ సంస్థ డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, రోడ్లు, డ్రైన్ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ చేపట్టనున్న పలు చర్యలపై జిఎంసి ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కమర్షియల్ సంస్థల నుండివ్యర్థాల సేకరణకు గతంలో 2 సంస్థలకు కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే ఆయా సంస్థల కాంట్రాక్ట్ గడువు ముగిసిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ అనంతరం నూతన టెండర్ పిలుస్తామని తెలిపారు. కానీ కొంత మంది జిఎంసి నుండి ఏ విధమైన అనుమతులు లేకుండా అనధికారికంగా ఆయా సంస్థల నుండి వ్యర్థాలు సేకరణ చేసి, అధిక మొత్తంలో నగదు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయని, వారు వసూళ్లు నిలిపివేయాలని లేకుంటే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే నగరంలో చికెన్ స్టాల్స్ నుండి వ్యర్థాల సేకరణను టెండర్ ద్వారా కాంట్రాక్టర్ కి కేటాయించామని, క్షేత్ర స్థాయిలో ఆయా స్టాల్స్ నిర్వాహకులు సదరు కాంట్రాక్టర్ కి వ్యర్థాలను ఇవ్వకుండా అనధికారిక వ్యక్తులకు ఇస్తున్నారన్నారు. అనధికారికంగా స్టాల్స్ నుండి చికెన్ వ్యర్థాలు సేకరించి, చేపల చెరువులకు తరలిస్తునారని, వారిపై స్వచ్ఛ సర్వేక్షణ్, ప్రజారోగ్య రక్షణ రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గుంటూరు నగరంలో డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు ఉండాల్సిన సంఖ్య కన్నా తక్కువగా ఉన్నాయని గుర్తించామని, వచ్చే శనివారం నాటికి నూరు శాతం ట్రేడ్ లైసెన్స్ లు విధించడం, పాత వాటిని రెన్యువల్, ఫీజుల వసూళ్లు చేయాలని ప్రజారోగ్య విభాగ అధికారులను, కార్యదర్శులను ఆదేశించామన్నారు. శనివారం అనంతరం ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఉండే కమర్షియల్ సంస్థలను సీజ్ చేస్తామన్నారు. శంకర్ విలాస్, ఇన్నర్ రింగ్ రోడ్ గడ్డిపాడు రైల్వే గేటు వద్ద కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చొరవతో మంజురైన ఆర్ఓబిలు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, సంజీవయ్య నగర్, శ్యామలా నగర్ దగ్గర కూడా ఆర్ఓబిలు మంజూరు అయ్యే అవకాశం ఉన్నందున నగరంలో ప్రజల రాకపోకలకు వీలుగా రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు చేపట్టాల్సిన అత్యావశ్యకమన్నారు. డ్రైన్లు, రోడ్లు ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. నగర ప్రజల సౌకర్యార్థం, మౌళిక వసతుల కల్పనకు కోసం జిఎంసి చేపట్టే చర్యలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు ఖాయం: చీఫ్ విప్ జీవీ

## ఈ నెల 7న ఆలపాటి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలి: జీవీ



వినుకొండ మేజర్ న్యూస్

ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ఖాయమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ రెండు జిల్లాల పట్టభద్రులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువత భవిత కోసం అయన గెలుపు అనివార్యమన్నారు. విద్యార్థులు, యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు ఈ గెలుపు కొత్త ప్రేరణ శక్తిగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 7న గుంటూరు కలెక్టరేట్ లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు చేస్తున్నారని ఈ కార్యక్రమానికి, వినుకొండ సహా పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన ఇన్ని రోజులుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కూటమి నాయకుల సమష్టి కృషి ఆలపాటి నామినేషన్ రోజున స్పష్టంగా కనిపించాలన్నారు. శుక్రవారం ఉదయం 10-12 గంటల మధ్యలో ఆయన నామపత్రాలు దాఖలు చేయనున్నారని వెల్లడించారు.

# నృసింహునికి రూ.1.40లక్షల విలువైన వెండి పళ్లెం బహూకరణ

మంగళగిరి,మేజర్ న్యూస్:



నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఆద్యబిల్డర్స్ అధినేత చిరుమామిళ్ల చంద్రశేఖర్ వెండి పళ్లెం బహూకరించారు. బుధవారం ఆలయ సహాయ కమిషనర్ అన్నపు రెడ్డి కోటిరెడ్డిని దాత చంద్రశేఖర్ కలిసి రూ.1.40లక్షల విలువైన ఒక కేజీ 35 గ్రాముల వెండి, రెండు గ్రాముల బంగారం పూత వేసిన వెండి పళ్లెంను అందజేశారు. నృసింహుని పూజాది కార్యక్రమాలు నిమిత్తం వెండి పళ్లెం ను బహూకరించిన దాత చంద్రశేఖర్ కు ఆలయ సహాయ కమిషనర్ కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .

దుగ్గిరాల గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించ నున్నరక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి బుధవారం స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని రైలుపేట చెన్నకేశవ నగర్ , దుగ్గిరాల గ్రామాల్లోని ప్రజలకు మంచినీరు అందించేందుకు రెండు లక్షల లీటర్లు సామర్థ్యం కలిగిన 3 ట్యాంకర్ల. నిర్మాణానికి అధికారులు పరిశీలన చేశారు. ఒక్కొక్కటి నాలుగు కోట్ల రూపాయల తో నిర్మాణం చేపట్ట. నున్నట్లు తెలుస్తుంది. స్థల నిర్మాణం కోసం డిగ్రీ కళాశాల ప్రాంతం పంచాయతీ కార్యాలయం. ఎదురు రోడ్లులో ఉన్న స్థలాలను అధికారులు పరిశీలించారు . నిర్మాణాల కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యు ఎస్ ఈ కళ్యాణ చక్రవర్తి, డి ఈ. ఏ. రామకృష్ణ , ఏఈ వేణుగోపాలస్వామి నీటిపారుదల శాఖ ఏ ఈ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద , సర్వేయర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన చీఫ్ విప్ జీవీ

## వినుకొండ-దొండపాడు తారురోడ్డు పనులు పరిశీలించిన జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్**



రాష్ట్రవ్యాప్తంగా రూపుమారుతున్న రోడ్లే ప్రజలు, ప్రజాసమస్యల పట్ల కూటమి పాలన చిత్తశుద్ధి, పనితీరుకి మరో నిదర్శనమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో గుంతలు కనిపించని రోడ్లే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. అందులో ఇప్పటికే 14వేల కి.మీ. పైగా పూర్తి చేశామని.. గుంతలు పూడ్చుతున్నప్పుడు ప్రజల్లో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. వినుకొండ మండలంలో జరుగుతున్న తారురోడ్డు పనుల్ని బుధవారం ఆయన పరిశీలించారు.

విను కొండ నుంచి కుమ్మరిపాలెం, తిమ్మాయ పాలెం, శ్రీరామ్ నగర్, పానకాలపాలెం, దొండపాడు మీదుగా రైతునగర్ వరకు రూ.6.15 కోట్ల నాబార్డు నిధులతో తారురోడ్డు పనులు సాగుతున్నాయి. ఆ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న జీవీ.. నాణ్యత విషయంలో రాజీపడొద్దని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా దెబ్బతిన్న 20వేల కి.మీ. రోడ్లను రూ.861 కోట్ల బాగు చేస్తున్నామన్నారు. వినుకొండ నుంచి దొండపాడు రోడ్డు 2018లోనే మం జూరు చేసి పనులు మొదలు పెట్టినా మధ్యలో వైకాపా పాలనలో అంగుళం కూడా ముందుకు కదల్లేదన్నారు. ప్రమాదాలు జరిగి ప్రజలు గాయపడి, ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత పనులు 25 రోజుల్లో పూర్తి అవుతుతాయని.. 10 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగు పడుతుందన్నారు. గుండ్లకమ్మ వాగు మీద 2వంతెనలు త్వరలో పూర్తి చేస్తామని, ఎక్కడ అవసరమైనా కొత్త రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ 26వేల తీర్మానాలతో రూ. 4500కోట్లతో పనులు చేపట్టారని..అభివృద్ధి విప్లవం చూపిస్తున్నారని అన్నారు. రూ.2,287 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్న జీవీ ఇదే సమయంలో రాష్ట్రానికి 7 నెలల్లో రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు రావడం శుభసూచకమన్నారు. వాటిద్వారా 4లక్షల ఉద్యోగాలు రాబోతున్నట్లు తెలిపారు. ఇదే పెట్టుబడులు, పరిశ్రమలు వైకాపా హయాంలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పైగా ఉన్నవి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి అని... అవన్నీ ప్రజలు ఆలోచించే 93శాతం కూటమి అభ్యర్థుల్ని గెలిపించారన్నారు.

ఆ నమ్మకం నిలబెట్టుకు నేలా స్వర్ణాంధ్ర లక్ష్యంతో పనిచేస్తున్నామని. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి అండగా ఉండాలని.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరపున పనిచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరుతున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

# కెఎల్‌యులో క్యాన్సర్ పైన అవగాహనా సదస్సు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



చిన్న వయస్సు నుంచే తగిన అవగాహనతో జీవనశైలిని ఏర్పరచుకుంటే కాన్సర్ వ్యాధిని నివారించుకోవచ్చునని విఒజిఎస్ అధ్యక్షురాలు డాక్టర్ వెల్లంకి శ్రీదేవి అన్నారు. ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు, మహిళా అధ్యాపకులకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము కాన్సర్‌పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాలకు తోడు, ఆధునిక జీవనశైలి కూడా నేటి తరంలో కాన్సర్ వ్యాధి విజృంభించడానికి కారణమవుతున్నా యని వివరించారు. యుక్త వయసు నుంచే బాలికలు, మహిళలు తగినంత అవగాహనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటే కాన్సర్‌ను దూరంగా ఉంచవచ్చుని చెప్పారు. ఒక వయసు దాటాక, ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా తగిన వైద్యపరీక్షలు చేయించు కోవడం ద్వారా క్యాన్సర్‌ను ప్రాథమికదశలోనే గుర్తించవచ్చుని సూచించారు. అలా గుర్తించ గలిగితే దాన్ని ప్రమాదకర స్థాయికి చేరక ముందే అరికట్ట వచ్చుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, అసోసియేట్ డీన్, కెఎల్ మహిళా డెవలెప్ మెంట్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య, కో కన్వీనర్ శ్రీలక్ష్మి, సిఎస్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణా భాగంగా అవగాహనాసదస్సుతో పాటు చెందిన 200కు పైగా విద్యార్థి నులు జేసీస్ విజయవాడ ఇంపాక్ట్ శాఖ అధ్యక్షులు రాజేంద్రరెడ్డి కందుల, ప్రాజెక్టు డైరెక్టరు సుమ అట్లూరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో యువకుడు మృతి



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్:** బొల్లాపల్లి మండలంలో విద్యుత్ షాక్ సంభవించి యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని గంగుపల్లి తండాలో పోలం పనులకు వెళ్లిన యువకుడుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలంలోకి పశువులు రాకుండా పోలం చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నాడు. అది గమనించని యువకుడు పోలం లోకి వెళుతూ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనపై స్థానికులు పొలాలలో కనపడ కుండా విద్యుత్తు తీగల కట్టడం ప్రమాదకరమని తెలిసికూడా ఇలా కట్టడం వలన ఒక ప్రాణాన్ని కోల్పోవాల్సి వచ్చిందని స్థానికులు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చట్టపరిధిలోబడి సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా రీసర్వే

## - సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జయలక్ష్మి




**ఏ ఎన్ యూ/ పెదకాకాని మేజర్ న్యూస్ :**

చట్టపరిధికి లోబడి సహజ న్యాయ సూత్రాలను అన్వయిస్తూ రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి స్పష్టం చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను అధికమిస్తూ సజావుగా రీసర్వే వ్యవహారాలను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం గుంటూరు నాగార్జునా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ శిక్షణ, సమీక్ష కార్యక్రమానికి సిసిఎల్ఎ ఛీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ రీసర్వే డిటిలకు విస్త్రత అధికారాలు కల్పించటం జరిగిందని వాటిని సమస్యల పరిష్కారానికి వినియోగించాలన్నారు. కొందరు చేసిన తప్పిదాల వల్ల రెవిన్యూ రికార్డులలో నెలకొన్న లోపాలను అధికమించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్పష్టమైన రికార్డుల రూపకల్పనకు మార్గం సుగమం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు రీసర్వే ప్రాజెక్టు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పనులు పూర్తి చేసి హక్కు దారుల మన్ననలలు పొందాలన్నారు. అధికారులు తమ పరిజ్ఞానాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని, తాము ఇచ్చే ఉత్తర్వులలో స్పష్టత ఉండాలని అదేశించారు. తప్పులు చేసే వారిని ఉపేక్షించబోమని, కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కీలకోపన్యాసం చేస్తూ రీసర్వే అధికారులు ప్రజలకు జవాబుదారిగా, రైతుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న చట్టాలను అయా సమస్యల వారిగా అన్వయింపచేసుకుని న్యాయమైన ఉత్తర్వులు వెలువరించాలన్నారు. ప్రస్తుతం రీసర్వేకు తగిన సమయం ఇచ్చినందున ఎట్టి పరిస్థితులోనూ తప్పులకు అవకాశం ఉండకూడదన్నారు. రెవిన్యూ సదస్సులలో 2,80,000 ఫిర్యాధులు వచ్చాయని, యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి భవిష్యత్తులో ఈ సమస్యలు ఎదురు కాకుండా చూడాలన్నారు. క్షేత్ర స్ధాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని, వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణకు కూడా వెనుకాడబోమని అన్నారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల అదనపు సంచాలకులు గోవిందరావు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం తరువాత అధునిక పరిజ్ఞానం వినియోగించి చేస్తున్న రీసర్వే విజయవంతం కావాలంటే ప్రతి ఒక్క అధికారి సమస్యలను లోతుగా అవగాహాన చేసుకుని పరిష్కారం చూపాలని కోరారు. అందు బాటులో ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ లు దాదాపు 550 మంది సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, కేంద్ర కార్యాలయం ఉప సంచాలకులు డిఎల్ బిఎల్ కుమార్, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు కెజియా కుమారి, సహాయ సంచాలకులు ఎంవి రంగప్రసాద్, ప్రశాంతి, ఎవిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# అభివృద్ధి పనులు పక్కాగా రోడ్లు డ్రైన్ టు డ్రైన్ ఉండాలి

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరంలో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే రోడ్లు డ్రైన్ టు డ్రైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఏటి అగ్రహారం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఇస్కాన్ గుడి రోడ్, పట్టాభిపురం, గోరంట్ల, ఇజ్రాయిల్ పేట, సుద్దపల్లి డొంక తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ పలు ప్రాంతాల్లో చేపట్టిన సిసి రోడ్లను పరిశీలించి, డ్రైన్ టు డ్రైన్ ఏర్పాటు చేయకపోవడం గమనించి, ఇక నుండి నూతన రోడ్లను డ్రైన్ టు డ్రైన్ ఏర్పాటు చేయాలన్నారు. సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయంలో క్యూరింగ్ ని నిర్దేశిత సమయం చేసేలా ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సుద్దపల్లి డొంక రోడ్ ని పరిశీలించి, పెండింగ్ రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. ఇస్కాన్ గుడి రోడ్ లో వ్యర్ధాలు రోడ్ల పక్కన ఉండడం గమనించి, రోడ్ల పక్కన వేసే వారికి నోటీసులు ఇవ్వాలని, గోరంట్లలో ఇంటింటి చెత్త సేకరణ తీరుని ప్రత్యక్షంగా పరిశీలించి, తడిపొడిగా వ్యర్ధాలు ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్గించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ల ని ఆదేశించారు. ఇజ్రాయిల్ పేట వద్ద హోర్డింగ్స్ ని పరిశీలించి, ఆయా హోర్డింగ్స్ అనుమతి, ఫీజుల చెల్లింపుపై సమగ్ర వివరాలు అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ మధుసూదన్, ఏసిపి చంద్రశేఖర్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లు వేగంగా పనులు పూర్తి చేయాలి

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు
- మా సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వేడుకోలు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్లు వెంటనే పనులను వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. బుధవారం కాంట్రాక్టర్లు క్షేత్ర స్థాయిలో తమ సమస్యలపై కమిషనర్ ని చాంబర్ లో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల వారీగా టెండర్ పొందిన పనులు, పెండింగ్ పనులను కాంట్రాక్టర్లు వెంటనే చేపట్టాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి పని నేరుగా తనిఖీ చేసిన అనంతరమే బిల్లుల చెల్లింపు చేస్తామన్నారు. కొందరు కాంట్రాక్టర్లు తమ చేయగలిగిన స్థాయికి మించి కాంట్రాక్ట్ లు పొంది, పనులను అసంపూర్తిగా చేస్తున్నారని, అటువంటి వారు తొలుత పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అనేక పనులను నేరుగా తనిఖీ చేయగా నాణ్యతలో పలు లోపాలను గుర్తించామన్నారు. అభివృద్ధి పనులను నగరంలో అన్ని ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిల్లులను వర్క్ సీనియారిటీ మేరకు వరుసగా చేస్తామని, అలాగే కాంట్రాక్టర్స్ కి అత్యవసర పరిస్తితులు తమ దృష్టికి తెస్తే సదరు బిల్స్ చెల్లింపుకు వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, ప్యాచ్ వర్క్ లను కూడా ఎప్పటికప్పుడు వేగంగా చేయాలన్నారు. కాంట్రాక్టర్లు క్షేత్ర స్థాయిలో తాము ఎదుర్కొనే సమస్యలను తమ దృష్టికి తీసుకుంరావచ్చని, వచ్చే శుక్రవారం కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు తమ దృష్టికి తెచ్చిన అంశాలను, శుక్రవారం జరిగే సమావేశంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ బిగ్ కెపాసిటిని జిఎంసి అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ లు పొందేందుకు అమలు చేయాలని కోరారు. లేకుంటే ఒకే కాంట్రాక్టర్ పేరుమీద తన పరిధికి మించి 20 నుండి 30 వర్క్ లు ఉంటున్నాయన్నారు. ఇప్పటి వరకు చేసిన వర్క్ లకు పేమెంట్ షెడ్యూల్ ఇవ్వాలని కోరారు.

# వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయటం ప్రారంభించాలి

## - ఈవో ఆర్ డి కెవి.శివ ప్రసాద్



**నకరికల్లు మేజర్ న్యూస్**
పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో జి. కాశయ్య సూచనలను అనుసరించి మండలంలోని కండ్లగుంట,చాగల్లు,చిమలమర్రి గ్రామాల్లో ని SWPC షెడ్లను బుధ వారం ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 15వ తేదీ లోపు మండలము లో ఉన్న అన్ని షెడ్డు ల వద్ద వున్న చెత్త నుండి సంపద తయారు చేయటం జరగాలని ఆయన సూచించారు.. గ్రామంలో ఎక్కడ చెత్త కుప్పలు వుండ కుండా చర్యలు తీసుకోవాలని శివప్రసాద్ తెలిపారు..వీరి వెంట సర్పంచి, పంచాయతీ కార్యదర్శి మమత,,గ్రీన్ అంబాసిడర్లు మరియు షెడ్ మిత్రాలు ఉన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## పట్టభద్రుల సంక్షేమం ఆలపాటి గెలుపుతోనే సాధ్యం

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**
ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలని, ఈ దిశగా జనసైనికులు సంసిద్ధం కావాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాని మోదీ ఆధ్వర్యం లో కూటమి ప్రభుత్వం ప్రతి పథకాన్ని ప్రజల చెంతకు చేర్చుటానికి కృషి చేస్తున్నారని, ఏడు నెలల కాలంలోనే రాష్ట్రంలో ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారని వెల్లడించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక మెజార్టీ సాధించే విధంగా ఏకతాటిపైకి వచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల పాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.



**పట్టభద్రుల సంక్షేమం ఆలపాటి గెలపుతోనే సాధ్యం**
ఉన్నత విద్యావంతుల గెలుపు ద్వారానే నిరుద్యోగ యువత కలలు సాకారమౌతాయని బాలాజి చెప్పారు. విద్యార్థి సంఘ నాయకుడిగా తన ప్రస్థానం ప్రారంభించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెనాలి, వేమూరు నియో జక వర్గాల నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొంది విద్యాశాఖగా మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల పూర్తి స్థాయిలో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమౌతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభి వృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని, ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎ స్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్యను గాడిన పెట్టేందుకు వీసీల నియామకం తదితర అంశాలు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి బాటలు వేయనున్నాయని వివరించారు.

## బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో కర్ణాటక వ్యక్తి గల్లంతు

**నకరికల్లు, మేజర్ న్యూస్**



బుధవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమ యంలో మద్రాసు నుంచి KA 56 8618 నెంబర్ గల లారీలో బీదర్, కర్ణాటక స్టేట్ కి చెందిన బసప్ప (40 )అను లారీ డ్రైవర్ శ్రీరాంపురం వద్దగల బెల్లంకొండ కెనాల్ వద్ద బట్టలు ఉతుక్కుంటూ కాలుజారి నీళ్లలో పడి కొట్టుకుపోయినాడు. అతని ఆచూకీ కోసం పోలీసు వారు, ఫైర్ సిబ్బంది వారు గాలింపు చర్యలు చేపట్టారు.

## విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన నిందితుడి అరెస్ట్

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

ఎనిమిదవ తరగతి విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. బుధవారం రూరల్ స్టేషన్‌లో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి యర్రబాలెం పుచ్చలపల్లి సుందరయ్య రోడ్డులో గత నాలుగు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తున్న ఎనిమిదవ తరగతి విద్యార్థినిని పట్ల అదే గ్రామానికి చెందిన రుద్రు వెంకటేష్ అనే యువకుడు అసభ్యంగా ప్రవర్తించి కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. దీంతో ఆ విద్యార్థిని చాకచక్యంగా తప్పించుకుని ఇంటికి పరుగులు పెట్టింది. ఈ క్రమంలో వెంకటేష్ ఆమెను పట్టుకునేందుకు ద్విచక్ర వాహనం పై వేగంగా వెళుతూ పరిగెడుతున్న మరో బాలికను తన చేతితో నెట్టివేశాడు. సమాచారం తెలుసుకున్న బాధితురాలి కుటుంబీకులు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజి ని సేకరించి నిందితుడు వెంకటేష్ పై ఫోక్సోకేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. విలేకరుల సమావేశంలో రూరల్ ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అన్న సమారాధన



**మాచవరం ,మేజర్ న్యూస్**

మాచవరంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణం అనంతరం బుధ వారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి అన్ని రకాల పిండి వంటలను స్వామివారికి ఆరగించి అనంతరం భోజన ప్రసాదాలను పంపిణీ చేశారు గత నాలుగు రోజులుగా స్వామి వారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించామని కార్యక్రమానికి సహ కరించిన కమిటీ వారికి దేవస్థాన అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**గుంటూరు మేజర్ న్యూస్ :.**



స్థానిక నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ నగర శాఖ ఆధ్వర్యంలో శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ ట్రస్ట్ వారి సౌజన్యంతో 500 మంది పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎస్టియు వారు నిపుణులచే రూపొందించినటువంటి స్టడీ మెటీరియల్, పరీక్షలకై ప్యాడ్ పెన్ను, పౌచులు,పౌష్టికాహార కిట్స్ ను అందజేసియున్నారు సదరు కార్యక్రమానికి గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక ముఖ్యఅతిథిగా పాల్గొని ఉన్నారు ఈ సందర్భంగా రాష్ట్రంలోనే ఉత్తమ ఉపాధ్యాయ సంఘం గా ఉన్న ఎస్టీయూ ఉపాధ్యాయ సమస్యల కోసమే కాకుండా విద్యార్థుల కోసం తయారుచేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ కె మురళీకృష్ణ ను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ బాల్యంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగామని దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం మా ట్రస్ట్ తరఫున ఎల్లప్పుడూ సహాయం అందిస్తున్నామని పేద విద్యార్థులకు మా సంస్థ తరఫున ఎంతో మందిని విద్యావంతుల చేశామని మీ చదువులు ఆర్థిక ఇబ్బందుల వలన ఎవరు మానేయకుండా మా ట్రస్టు ఎప్పుడు సిద్ధం గా ఉంటుందని కేజీ టు పీజీ వరకు ఎల్లప్పుడూ పేద విద్యార్థులకు సహాయంగా ఉంటామని చెప్పి ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు ఏ ఐ ఎస్ టి ఎఫ్ నాయకులు సుధీర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మా సంఘము ఎల్లప్పుడూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు పేద విద్యార్థులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పెదబాబు ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారికి ప్రత్యేకంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి శ్రీ కొరివి విజయబాబు అధ్యక్షులుగా వ్యవహరించారు విద్యా ప్రాధాన్యత మహిళా విద్యపై ప్రాముఖ్యత గురించి చెప్పారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నగర అధ్యక్షులు కె వెంకయ్య ప్రధాన కార్యదర్శి ఉగ్గం మహంకాళ రావు వై శ్యాంబాబు జయసుందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నగరంలో పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి, పన్నుల వసూళ్ళలో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులు, ఆర్.ఐ ల పై చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు రెవిన్యూ విభాగం అధికారులతో ఆస్తి పన్ను వసూళ్ళపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సదరు సమావేశంలో తొలుతగా సచివాలయాల వారీగా ఉన్న డిమాండ్, వసూళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుంటూర్ నగర పాలక సంస్థ రెవిన్యూ వసూళ్లలో వెనుకబడి ఉన్నదని, తదుపరి సమావేశం బుధవారం నిర్వహిస్తామని అప్పటికి ఉన్న పెండింగ్ బకాయిలలో 50 శాతం వసూళ్లు నిర్వహించకపోతే సంబంధిత సిబ్బంది పై చర్యలు తీసుకొనుట జరుగుతుందన్నారు. అంతేకాక మొండి బకాయిలు ఉన్న ప్రాంతాలకు రెవిన్యూ అధికారులు, డిప్యూటి కమీషనర్లు కూడా వెళ్లి కలెక్షన్స్ నిర్వహించాలన్నారు. వి.యల్.టి, వాటర్ చార్జెస్ వసూళ్లు కూడా వేగవంతం చేయాలని, వీటి వసూళ్ళకు ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వి.యల్.టి , వాటర్ చార్జెస్ వసూళ్ళ పై రెవిన్యూ అధికారులు ఆర్.ఐ లతో కార్యదర్శులతో ప్రతి రోజు సమావేశాలు నిర్వహించాలన్నారు. వాటర్ చార్జెస్ చెల్లించని వారి గృహాలకు వాటర్ కనెక్షన్లను కట్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. షాప్ లీజులు పూర్తైన వాటికి నిబంధనల ప్రకారం లీజులను పునరుద్దరించాలని, అలాగే 25 సంవత్సరాలు పై బడిన వాటికి టెండర్ ప్రక్రియ నిర్వహించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ అంత్యోదయ సిద్ధాంతం సమర్పణ భావంతో పనిచేయాలి



**గుంటూరు మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గుంటూరు జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్షులతో జిల్లా పదాధికారుల సమావేశం జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ జీ మాట్లాడుతూ నూతన మండల అధ్యక్షుల ను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ అంత్యోదయ సిద్ధాంతం సమర్పణ భావంతో పనిచేయాలని అలాగే పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే బూత్ కమిటీలతో పాటు మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపిస్తే, దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీ సిద్ధాంతాన్ని రచించడం జరిగిందని.. అన్నారు. నూతన మండల అధ్యక్షులుగా బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ గొప్పతనాన్ని, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 10 సంవత్సరాల కాలంలో ఈ దేశానికి తీసుకువచ్చిన గొప్ప గొప్ప పనులను చేసారని అవి ప్రజలందరికీ తెలిపేలాగా మనమందరం ఇంటింటికి వెళ్లి భారతదేశాన్ని నరేంద్ర మోడీకి ముందు తరువాత ఈ దేశం ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారనే విషయం తెలియ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి తమనం పూడి పూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర కార్యాలయ ఇన్చార్జి మకుటం శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూపూడి రంగరాజు, ఈదర శ్రీనివాస్ రెడ్డి యడ్లపాట స్వరూప రాణి, జిల్లా సంయోజక్ భీమినేని చంద్ర శేఖర్,రాష్ట్ర పదాధికారులు గాజుల వెంకయ్య నాయుడు, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, ట్యూబకో చైర్మన్ సిహెచ్ యశ్వంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్,వై వి. సుబ్బారావు, ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర సెల్ కన్వీనర్స్, కో కన్వీనర్స్, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, అసెంబ్లీ కన్వీనర్స్, కో కన్వీనర్స్,జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుని అరెస్ట్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ నిందితుడిని మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, లోకేష్ కేసు వివరాలను వెల్లడించారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లో ఈనెల ఒకటవ తేదీ సాయంత్రం 4:30 గంటల సమయంలో డాన్ బాస్కో స్కూల్ లో చదువుతున్న ఓ ఎనిమిదో తరగతి విద్యార్థిని, ఆమె చెల్లి స్కూల్ నుండి ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రుద్రు వెంకటేష్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వారిని వెంబడించి వారి ఇరువురిలో పెద్ద పాప అయిన 14 సంవత్సరాల మైనర్ బాలికను అడ్డగించి బెదిరించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఇద్దరు మైనర్ బాలికలు చాకచక్యంగా తప్పించుకుని ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలపగా అదేరోజు రాత్రి మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నేర సంఘటన స్థలంలోని సీసీ కెమెరాలు ఇతర సాక్షులు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం నిందితుడు యర్రబాలెం గ్రామానికి చెందిన రుద్రు వెంకటేష్ గా గుర్తించారు. వెంకటేష్ మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ లో అసిస్టెంట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నట్లు తెలిసి అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చగా న్యాయమూర్తి సురేష్ బాబు నిందితునికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపిద్దాం

### మన్నవ మోహనకృష్ణ పిలుపు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఓటర్లకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి కూటమి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో కూటమి నాయకులు సమిష్టి కృషితో పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెదేపా నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

## వైరల్ జ్వరంతో ఇబ్బంది పడుతున్న డిప్యూటీ సీఎం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వైరల్ జ్వరంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఇబ్బంది పడుతున్నట్లు జనసేన పార్టీ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన వెలువడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు. జ్వరంతోపాటు స్పాండిలైటిస్ బాధపెడుతోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. వీటి మూలంగా గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కల్యాణ్ హాజరు కాకపోవచ్చని పార్టీ కార్యాలయం నుండి వచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- మూడు రోజుల పాటు అలరించనున్న జాతీయ స్థాయి వేడుకలు
- సందడి చేయనున్న సినీతారలు
- ఆయా రాష్ట్రాల నుంచి 50 వేల మంది విద్యార్థులు రాక

చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ 18వ ఎడిషన్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ 18వ ఎడిషన్ విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నేటి నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రతి ఏటా విజ్ఞాన్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇండియన్ సింగర్, మ్యూజిక్ కంపోజర్ డాక్టర్ సాలూరి కోటేశ్వరరావు ( కోటి), ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్, గౌరవ అతిథిగా మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. రెండో రోజు కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్క్రీన్ రైటర్, హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యు సింగ్ విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. చివరి రోజు జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ), 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ రానున్నారని తెలియజేసారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు తరలి రానున్నారని వెల్లడించారు. విజ్ఞాన్ మహోత్సవ్ పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా బహుమతులను అందజేస్తామని తెలిపారు.

**80 ఈవెంట్ల నిర్వహణ**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్‌బాల్, హాకీ, తైక్వాండో, ఖోఖో, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, యోగాసన వంటి తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ఉంటాయని చెప్పారు. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతి కాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి (ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | పి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |